35

# లోపల ఆత్మ నివాసం

## (8:9, 11)

రోమా 8:9, 11లో క్రైస్తవునియందు పరిశుద్ధాత్మ నివసిస్తున్నట్టు ముమ్మారు సూచింపబడింది:

> దేవుని **ఆత్మ** మీలో నివసించియున్నయెడల మీరు ఆత్మస్వభావము గలవారేగాని శరీర స్వభావము గలవారుకారు (9ఎ వచనం; నొక్కి చెప్పింది నాది).

> మృతులలోనుండి యేసును లేపినవాని **ఆత్మ** మీలో నివసించినయెడల, మృతులలోనుండి క్రీస్తు యేసును లేపినవాడు చావునకు లోనైన మీ శరీరములను కూడ మీలో నివసించుచున్న తన **ఆత్మ**ద్వారా జీవింపజేయును (11 వచనం; నొక్కి చెప్పింది నాది).

ఆత్మ అంతరంగమందు నివసించుట క్రైస్తవులు అనుభవించే దీవెనయైయుంది, కాని క్రైస్తవేతరులు అనుభవించరు – అయితే అది ఏమి? దేవుని పిల్లలతో పరిశుద్ధాత్మకున్న ప్రత్యేకమైన సంబంధమేమి? పరిశుద్ధాత్మను గూర్చి, క్రైస్తవుని గూర్చి అడిగే ప్రతి ప్రశ్నకు మనం జవాబు చెప్పలేం, కాని ఈ అంశంమీద చెప్పడానికి పరిశుద్ధాత్మకు ఏ సందేశం ఉందో రివ్యూ చేయడంలో విలువ ఉంటుంది.

### పరిశుద్ధాత్మను ప్రసాదించుట

యోహాను 7:38లో "నాయందు విశ్వాసముంచువాడెవడో లేఖనము చెప్పినట్టు, 'వాని కడుపులోనుండి జీవజలనదులు పారునని' ప్రభువైన యేసు బిగ్గరగా ప్రకటించారు [యెషయా 44:3]." అంటే ఏమో యోహాను వెనువెంటనే వివరించాడు, "తనయందు విశ్వాసముంచువారు పొందబోవు ఆత్మనుగూర్చి ఆయన ఈ మాట చెప్పెను. యేసు ఇంకను మహిమపరచబడలేదు గనుక ఆత్మ ఇంకను అనుగ్రహింపబడలేదు" (39 వచనం). యేసు మహిమపరచబడిన తరువాత – అప్పటికి భవిష్యత్తులో విశ్వాసులకు "పరిశుద్ధాత్మ యివ్వబడతాడని" యోహాను చెప్పిన వ్యాఖ్యానం మనకు తెలుపుతుంది (ఆయన మరణము, సమాధి, పునరుత్థానము మరియు ఆరోహణము), పరిశుద్ధాత్మ యివ్వబడడాన్ని గూర్చి యోహాను యొక్క రిమార్క్ను బట్టి పరిశుద్ధాత్మ నూతన విధానంలో యివ్వబడతాడు – పాత నిబంధన కాలములతో సంబంధంలేని – క్రైస్తవ యుగానికి ప్రత్యేకించిన విధానంలో జరుగుతుంది.

ఆయన మరణానికి కొన్ని గంటలకు ముందు, ఈ భూమిని ఆయన విడిచివెళ్లిన

తరువాత పరిశుద్ధాత్మను పంపుతానని యేసు తన అపొస్తలులకు వాగ్దానం చేశాడు (యోహాను 14:16, 17, 25, 26; 15:26, 27; 16:7-14). ఆత్మనుగూర్చి ప్రభువు తెలిపిన ఎక్కువ భాగం పన్నిద్దరికి నేరుగాను, ప్రత్యేకంగాను వర్తిస్తుంది (14:26; 16:13లను చూడు), అయితే క్రైస్తవ యుగంలో ఆత్మయొక్క పరిచర్య సాగిపోతుందనే సూచనలు కూడా ఉన్నాయి. ఉదాహరణకు, యోహాను 14:16లో యేసు యిలా చెప్పారు, "నేను తండ్రిని వేడుకొందును, మీయొద్ద ఎల్లప్పుడు నుండుటకై ఆయన వేరొక[1] ఆదరణకర్తను, అనగా సత్యస్వరూపియగు **ఆత్మ**ను మీకనుగ్రహించును" (నొక్కి చెప్పింది నాది). "ఆదరణ కర్త" *parakletos*నుండి తర్జుమా చేయబడింది సంయుక్త పదము *para* ("ప్రక్కనే") మరియు *kaleo* ("పిలుచుట"). ఈ విధంగా పరిశుద్ధాత్మ కొన్నిసార్లు "ఆదరణకర్త" "The Paraklete" అని సూచించబడ్డాడు. ప్రోత్సహించుటకు, బలపరచుటకు. ఆదరించుటకు, "ప్రక్కనే ఉన్నవాడు" అని ఆ పదం సూచింపబడుతుంది. "ఆదరణకర్త (సలహాదారుడు, సహాయకుడు, విజ్ఞాపనచేయువాడు, ఉత్తరవాది, బలపరచు వాడు, అప్పటికప్పుడు అందుబాటులో ఉండువాడు)" అని AB అంది.

యేసు ఆరోహణమైన పిమ్మట, యూదుల పండుగయైన పెంతెకొస్తు దినాన ఆయన పరిశుద్ధాత్మను అపొస్తులులమీదికి పంపాడు (అపొస్తలుల కార్యములు 1:9; 2:1-4, 33). అపొస్తలులు "అసాధారణమైన పరిశుద్ధాత్మ వరమని" పాత వ్యాఖ్యానాలు పిలిచేదాన్ని పొందారు. అందులో అద్భుతములు చేయు శక్తి కూడా చేర్చబడింది (అపొస్తలుల కార్యములు 2:4; 3:1-క్షి; 5:12లను చూడు). అప్పుడు, పేతురు తన ప్రసంగాన్ని ముగించబోయే సమయానికి వచ్చినప్పుడు, "సాధారణమైన పరిశుద్ధాత్మ అను వరము" అని వ్యాఖ్యానాలు పిలిచే దానిని తన శ్రోతలకు యివ్వబడడాన్ని సూచించాడు. విశ్వసించిన వారికి అపొస్తలుడు యిలా తెలిపాడు, "మీరు మారుమనస్సుపొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రిస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు" (అపొస్తలుల కార్యములు 2:38; నొక్కి చెప్పింది నాది).

"పరిశుద్ధాత్మ అను వరము" అనే ప్రయోగానికి పలు రకాలైన భావాలు ఉండ వచ్చు; కాని అపొస్తలుల కార్యములు 2:38లో మాత్రం పరిశుద్ధాత్మయే వరముగా యివ్వబడి నట్లు అనేకులు అంగీకరిస్తారు.[2] "దేవుడు తనకు విధేయులైనవారికి అనుగ్రహించిన పరిశుద్ధాత్మయు" అని పేతురు అపొస్తలుల కార్యములు 5:32లో సూచించాడు. "మీకు తన పరిశుద్ధాత్మను అనుగ్రహించిన దేవునినే" అంటూ పౌలు 1 థెస్సలొనీకయులకు 4:8లో అన్నాడు.

అపొస్తలుల కార్యములు 2:38లో ఆత్మ అను వరమును గూర్చి రెండు సత్యాలను గమనించు. మొదటిది, జనులకు పరిశుద్ధాత్మ అను వరము నీటి బాప్తిస్మం పొందిన సమయంలో యివ్వబడుతుంది. రెండవది, లేఖనానుసారంగా బాప్తిస్మం పొందిన ప్రతి ఒక్కరికి పరిశుద్ధాత్మ అను వరము వాగ్దానం చేయబడింది. అంటే, క్రైస్తవులైన ప్రతి ఒక్కరు "పరిశుద్ధాత్మ అను వరము" పొందినవారే, ఈ వరము యొక్క ఉద్దేశము దాన్ని పొందిన వారికి అద్భుత సామర్థ్యాలను ప్రసాదించడం కాదు. నాకు తెలిసినంతమట్టుకు,

క్రొత్త నిబంధన వ్రాతలో ఉన్న దినాల్లో ప్రతి క్రైస్తవుడు అద్భుతాలు చేసినట్టు ఎవడు చెప్పుకో లేదు – కాని అపొస్తలుల కార్యములు 2:38లో సూచింపబడిన "పరిశుద్ధాత్మ అను వరము" ప్రతి క్రైస్తవునికి ఉంది.

మొదటి శతాబ్దంలోని అద్భుతాలను చర్చించడం మన పఠనంయొక్క ఉద్దేశం కాదు. అద్భుతాలకు సంబంధించిన "అసాధారణమైన పరిశుద్ధాత్మ వరము" కేవలం ఆరంభ సంఘపు దినాలకే అయ్యుండగా, "సాధారణ వరము" ప్రభువు వచ్చేవరకు అన్ని కాలాలకు చెందుతుందనడం సరిపోతుంది.

తాను "పరిశుద్ధాత్మ వరమును" పొందియున్నట్టు ఒకడు ఎలా తెలిసికొనగలడు? "చెప్పబడిన దానికంటె శ్రేష్ఠమైన" ఇంద్రియ జ్ఞానం కలిగినందుకు కాదు గాని లేఖనాను సారంగా బాప్తిస్మం పొందినప్పుడు దేవుడు పరిశుద్ధాత్మ అను వరము అనుగ్రహిస్తాడని బైబిలు చెప్పినందులనే. "తన పాపములకు క్షమాపణ" ఎలా ఒకడు పొందుతాడో, "పరిశుద్ధాత్మ అను వరమును" గూడా అతడు అలాగే పొందుతాడు: ఎందుకంటే అపొస్తలుల కార్యములు 2:38లో దేవుడు వాగ్దానంచేసింది అది మరియు దేవుడు ఎల్లప్పుడు తన వాగ్దానాలను నిలుపుకుంటాడు (రోమా 4:21; 1 కొరింథీయులకు 1:9; తీతు 1:2లను చూడు). అపొస్తలుల కార్యములు 2:38లోని ప్రభువు వాగ్దానాలను ఎరిగి విశ్వసించడం మనలను మంచిగా ఫీలయ్యేలా చేయాలి; అయితే మంచిగా ఫీలవ్వడం అనేది ఫలితమే, కాని రుజువు కాదు. మనము నిజంగానే పరిశుద్ధాత్మ అను వరం పొందామనడానికి లేఖనముల సాక్ష్యమే వివాదాస్పదం కాని రుజువైయుంది.

పరిశుద్ధాత్మను గూర్చి కొందరికి వింతైన ఆలోచనలున్నాయి. దేవుడు వారి జీవితాల్లో పని చేస్తూ నెమ్మదిగా ఉంటారని వారు చెప్పవచ్చు. ఏదియెలాగున్నా, "వారు పరిశుద్ధాత్మను పొందినట్టు" ఆలోచించినప్పుడు, వారు ఊహించరాని విధంగా ప్రవర్తిస్తారు. తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ అనే ముగ్గురు ఏకమైయున్నారన్న విషయాన్ని నేను ముందుగా సూచించాను; ఒక్కరు చేసే పనియందు వారు ముగ్గురు ఏకీభవించి చేసినట్టు చెప్పవచ్చు. గనుక, అపొస్తలుల కార్యములు 2:38ని నేను చర్చించేటప్పుడు, "నీవు బాప్తిస్మం పొంది నప్పుడు దేవుడు తన సొంత ఆత్మను నీకు సహాయము చేయడానికి యిచ్చాడని" తరచుగా చెప్పుతాను. "పరిశుద్ధాత్మ అను వరము" అనగానే, రహస్య జ్ఞాన సంబంధమైనదని తలంచకు. బాప్తిస్మము పొందక ముందు నీకు లేని ప్రత్యేకమైనదియూ, వ్యక్తిగతమైనదియునైన బాంధవ్యాన్ని దేవుడు ఆరంభిస్తున్నట్టుగా ఈ వరమును గూర్చి ఆలోచించు.

## ముద్రయు, సంచకరువునై యున్నది

ఈ ప్రత్యేక వరాన్ని దేవుడు మనకు ఎందుకు ప్రసాదిస్తున్నాడు? పరిశుద్ధాత్మ అను వరముయొక్క ఉద్దేశాల్లో ఒకటి – మన రక్షణకు "ముద్రగాను," మన నిత్య స్వాస్థ్యమునకు "సంచకరవుగాను" ఉండడమైయుంది. ఉదాహరణకు, 2 కొరింథీయులకు 1:21, 22 యిలా అంది, "మీతోకూడ క్రీస్తునందు నిలిచియుండునట్లుగా మమ్మును స్థిరపరచి అభిషేకించినవాడు దేవుడే, ఆయన మనకు ముద్రవేసి, మన హృదయములలో

మనకు **ఆత్మ** అను సంచకరువును అనుగ్రహించియున్నాడు" (నొక్కి చెప్పింది నాది). ఎఫెసీయులకు 1:13, 14లో మనం యిలా చదువుతాం, "మీరును ... [క్రీస్తునందు] విశ్వాసముంచి, వాగ్దానము చేయబడిన **ఆత్మ**చేత ముద్రింపబడితిరి ... ఆయన సంపాదించుకొనిన ప్రజలకు విమోచనము కలుగు నిమిత్తము ఈ **ఆత్మ** మన స్వాస్థ్యమునకు సంచకరవుగా ఉన్నాడు" (నొక్కి చెప్పింది నాది).

బైబిలు కాలాల్లో, ముద్ర పలు విధములైనవాటికి పనికి వచ్చేది: సొంతగానితనాన్ని, ఉత్తరవాదత్వాన్ని, ప్రామాణికత్వాన్ని సూచించి, భద్రతనొసగుతుంది. "ముద్ర" కలిగి యుండడం ఈ సమస్త ఉద్దేశాలను గుర్తింపజేస్తుంది (1 కొరింథీయులకు 6:19బి, 20ఎ చూడు). మనము ప్రభువుకు చెందినవారమని అది సూచిస్తుంది. మనం నిజంగా క్రైస్తవులమని[3] అది ప్రకటిస్తుంది, దేవుని భద్రతను అది నిశ్చయపరుస్తుంది (రోమా 8:26–28, 37 చూడు). రోమా 8:9 దేవుని సొంతగానితనాన్ని పత్ర్యేకంగా ఎత్తిచూపుతుంది. "ఎవడైనను క్రీస్తు **ఆత్మ**లేనివాడైతే, వాడాయనవాడుకాడు." గలతీయులకు 4:6లో ప్రామాణికత్వం నొక్కి చెప్పబడింది. "మరియు మీరు కుమారులైనందున 'నాయనా! తండ్రీ' అని మొఱ్ఱపెట్టు తన కుమారుని **ఆత్మ**ను దేవుడు మన హృదయములలోనికి పంపెను" అని పౌలు ఆ వచనంలో చెప్పాడు. (తన కుమారులనుగా చేసికొనుటకు దేవుడు తన ఆత్మను మనలోనికి పంపలేదు, కాని కుమారులైనందున ఆయన ఈ పని చేశాడు.)

పరిశుద్ధాత్మ అను వరము "సంచకరవుగా" కూడా చెప్పబడింది. ముందుగా గుర్తించిన లేఖనాలతో పాటు "ఆయన తన **ఆత్మ** అను సంచకరువును మనకనుగ్రహించి యున్నాడు" అని 2 కొరింథీయులకు 5:5 పలికింది. "సంచకరువు" అనేది *arrabon*నుండి వచ్చింది. "కొనుగోలు సంపూర్తి కాకుంటే ముందుగా చెల్లించే పైకం (డిపాజిట్) వదులుకోవలసి వస్తుంది" అని దాన్ని సూచిస్తుంది.[4] NASB నా ప్రతిలో యిలాగుంది: "pledge": "Or *down payment*." *Arrabon*ను వివరించు యితర పదాలు ఏవనగా, "డిపాజిట్" మరియు "గ్యారంటి."[5]

పరిశుద్ధాత్మ అను వరము దేనికి "డిపాజిట్" అయ్యుంటుంది? అది ఏమి "గ్యారంటి యిస్తుంది"? ఎఫెసీయులకు 1:13, 14 యిలా అంటుంది, "వాగ్దానం చేయబడిన ఆత్మ దేవుని మహిమకు కీర్తి కలుగుటకై ఆయన సంపాదించుకొని ప్రజలకు విమోచనము కలుగు నిమిత్తము ఈ **ఆత్మ** మన స్వాస్థ్యమునకు సంచకరువుగా ఉన్నాడు" (నొక్కి చెప్పింది నాది). తరువాత ఎఫెసీయులకు 4:30లో, "ముద్ర" అనే పదాన్ని అదే పాయింటు చెప్పడానికి పౌలు ఉపయోగించాడు: "... విమోచనా దినము వరకు ఆయనయందు మీరు ముద్రింపబడియున్నారు?" (నొక్కి చెప్పింది నాది). పరిశుద్ధాత్మ అను వరము పరలోకంమీద పెట్టబడిన పవిత్రమైన "డిపాజిట్" మన నిత్య బహుమానానికి సంబంధించిన దైవికమైన "హామి"!

*Arrabon* అనే మాటకుగల మరొక విషయం గమనార్హం. బైబిలు కాలాల్లో, ఒక భూమి కొనుగోలు విషయంలో యిద్దరు మనష్యులు ఏకీభవించితే, కొన్నిసార్లు ఆ భూమిమీదనుండి ఒక పిడికెడు (ఏదైనా) తీసి మంచి విశ్వాసానికి గురుతుగా అమ్మేవాడు

కొనేవానికిస్తాడు. ఇల్లు అమ్మబడినప్పుడు, అమ్మేవాడు, కొనేవానికి యింటి కప్పునుండి పిడికెడు [గడ్డి వగైరా ఏదైనా] వారికి ఒప్పందం ముద్రింపబడడానికి *arrabon*గా యిస్తాడు. పరిశుద్ధాత్మ అను వరము పరలోకము యొక్క "గ్యారంటీ" మాత్రమే గాక, రాబోయే దీవెనకు ముందు రుచిగా పరలోకపు "తునక" గానే తలంచాలని కొందరు రచయితలు అభిప్రాయపడ్డారు!

## లోపల ఆత్మ నివాసము

2 కొరింథీయులకు 1లో, పౌలు పరిశుద్ధాత్మ అను వరాన్ని సూచించినప్పుడు, "మన హృదయములలో మనకు **ఆత్మ** అను సంచకరువును అనుగ్రహించెను" అని అన్నాడు (22 వచనం; నొక్కి చెప్పింది నాది). రోమా 5లో, "మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మద్వార దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నదని" అతను తెలిపాడు (5 వచనం; నొక్కి చెప్పింది నాది). పరిశుద్ధాత్మ "మన హృదయములలో" అనే భావాన్ని వ్యక్తపరచడానికి, పరిశుద్ధాత్మ మనలో నివసిస్తున్నాడని పౌలు చెప్పాడు. ముందుగా గుర్తించినట్టే, ఈ విధమైన పదాల ప్రయోగం రోమా 8:9, 11లో ముమ్మారు చేయబడింది. ఆలాటి భావననే పౌలు యితర పత్రికల్లో వ్యక్తపరచాడు. ఉదాహరణకు, 1 కొరింథీయులకు 3:16లో అతడిలా అన్నాడు, "మీరు దేవుని ఆలయమై యున్నారనియు, దేవుని **ఆత్మ** మీలో నివసించుచున్నాడనియు మీరెరుగరా?" (నొక్కి చెప్పింది నాది; 1 కొరింథీయులకు 6:19; ఎఫెసీయులకు 2:22లను చూడు). మరల, తిమోతికి తన రెండవ పత్రికలో, "మనలో నివసించు పరిశతుద్ధాత్మ" అని అతడు పలికాడు (2 తిమోతి 1:14; నొక్కి చెప్పింది నాది). "నివసించు" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం (*oikeo*) "లోపల నివాసాన్ని ఏర్పరచుకొనుటకు" అనే అర్థం యిస్తుంది. "నివసించేవాడు" "నివాసాన్ని" స్వాధీనంలో ఉంచుకుంటాడని అది సూచిస్తుంది.

ఆత్మ మనలో నివసిస్తున్నాడన్న వాస్తవాన్ని మనం అంగీకరించినట్టయితే, అది మన జీవితాన్ని వేరైనదిగా చేయాలి (1 కొరింథీయులకు 3:16, 17; 6:19, 20లను చూడు). నీ యింటిలో దేవుడును, క్రీస్తువారును నివసించడానికి వస్తున్నారని వర్తమానం వచ్చిందనుకో అప్పుడు నీవు ఏమి చేస్తావ్? త్వరగా యింటికి పోయి యింటిని శుద్ధిచేయడానికి మొదలుపెట్టవచ్చు - దానివిషయంలో నీవు అరకొరగా పనిచేయవు. కొందరికి, "ఇల్లు శుభ్రంచేయడం" అనేసరికి కనబడకుండ చిన్న గదిలోనో, పరుపుక్రిందనో, వస్తువులు సర్దడంగా ఉంటుంది. ఏదియెలాగున్నా, దేవుడే తమతో నివసించ వస్తున్నాడంటే, వారు ప్రతి మచ్చను శుద్ధిచేస్తారు. మనము పరిశుద్ధాత్మకు నివాసస్థలమైయున్నాం. ఆయన మనలో నివసించాలంటే మనం పరిశుద్ధమైన జీవితాలను జీవింపవలసియుంటుంది! రోమా 8లో ఈ మాటలు వ్రాయడంలోని పౌలు ఉద్దేశాలలో ఈ సత్యాన్ని స్థాపించడం ఒకటైయుంది: పరిశుద్ధాత్మ నీలో నివసించుతున్నందున, నీవు అలా ప్రవర్తింపవలసియుంటుంది (రోమా 8:13బి చూడు)!

అనేక మందిని పట్టి పీడిస్తున్న ప్రశ్న ఏమంటె - ఎలా లేక ఏ భావంలో, పరిశుద్ధాత్మ మనలో నివసిస్తున్నాడు అనేది, ఆయన "ఎలా" నివసిస్తాడనే విషయం వివరించడానికి పౌలు ఏ ప్రయత్నమూ చేయలేదు. ఆత్మ మనలో నివసిస్తున్నాడని అది మనయందు కనీసం రెండు మార్గాలలో మార్పులు కలిగించాలని అతడు గుప్తం చేశాడు: అది మనలను ధైర్యంతో నిలబెట్టాలని, దేవుని కొరకు జీవించేలా మనం తీర్మానించుకోవాలని.

దేవత్వంలో ఒక వ్యక్తి ఏమి చేస్తారో, తక్కినవారు తనతో ఏకీభవిస్తారు అనే విషయాన్ని గుర్తుంచుకో. అందువలన, తండ్రి, కుమారుడు కూడా మనయందు నివసిస్తారని చదువడంలో ఆశ్చర్యపడనక్కరలేదు. 1 యోహాను 4:15లో మనం యిలా చదువుతాం, "యేసు దేవుని కుమారుడని యెవడు ఒప్పుకొనునో, వానిలో దేవుడు నిలిచియున్నాడు, వాడు దేవునియందున్నాడు." "ఇకను జీవించునది నేను కాదు క్రీస్తే నాయందు నివసించుచున్నాడని" గలతీయులకు 2:20లో పౌలు అన్నాడు.

దేవుడు గాని, క్రీస్తు గాని మనయందు నివసిస్తున్నట్టు చెప్పబడిన లేఖన భాగాల్లో, తండ్రి, కుమారులు, నివసించడాన్ని ఆత్మకు సంబంధం ఎంత తరుచుగా చెప్పబడిందో గుర్తించడం పాత్రమైయుంటుంది. ఉదాహరణకు, యోహాను 14:23 - ఆత్మను పంపుతానని యేసు వాగ్దానము చేసిన సందర్భంలో (16, 17, 26 వచనాలు) - క్రీస్తు వాక్యాన్ని గైకొనువారితో దేవుడును, క్రీస్తును ఉంటారని చెప్తుతుంది. ఎఫెసీయులకు 3లో తన పాఠకులకొరకు పౌలు ప్రార్థించాడు: "మీరు అంతరంగ పురుషునియందు శక్తికలిగి ఆయన **ఆత్మ**వలన బలపరచబడునట్లుగాను, క్రీస్తు మీ హృదయములలో విశ్వాసముద్వారా నివసించునట్టుగాను ..." అని అన్నాడు (15-18 వచనాలు). యోహాను యిలా రాశాడు: "ఆయన [దేవుని] ఆజ్ఞలను గైకొనువాడు ఆయనయందు నిలిచి యుండును, ఆయన వానియందు నిలిచియుండును. ఆయన మనయందు నిలిచి యున్నాడని ఆయన మనకనుగ్రహించిన **ఆత్మ**మూలముగా తెలిసికొనుచున్నాము" (1 యోహాను 3:24). అదే ఉత్తరంలో, కొంచెంసేపు తరువాత అతడిలా అన్నాడు, "... దేవుడు మనయందు నిలిచియుండును;ఆయన ప్రేమ మనయందు సంపూర్ణమగును. దీనివలన మనము ఆయనయందు నిలిచియున్నామనియు ఆయన మనయందున్నా డనియూ తెలిసికొనుచున్నాము, ఏలయనగా ఆయన మనకు తన **ఆత్మలో** పాలు దయచేసియున్నాడు" (4:12, 13).

దేవుడు, క్రీస్తు మనయందు ప్రాతినిధ్యంగాను, పరిశుద్ధాత్మ వ్యక్తిగతంగాను[6] నివసిస్తారని కొందరు తీర్మానించడానికి ఒకవేళ ఈలాటి లేఖనములే ప్రేరేపించి యుండవచ్చు. పాత నిబంధన కాలాలు "తండ్రి యుగమని," క్రీస్తు భూమిమీద నివసించిన కాలం "కుమారుని యుగమని," క్రైస్తవ యుగాన్ని "పరిశుద్ధాత్మ[7] యుగములో"" సూచించడం గతంలో క్రైస్తవ రచయితలకు సామాన్యమైయుంది.

## లోపల పరిశుద్ధాత్మ నివాసం క్రైస్తవులకు సహాయం చేయు మార్గాలు

లోపల నివసించు పరిశుద్ధాత్మ క్రైస్తవులకు ఏమి చేస్తాడో తెలిపే ప్రాథమిక మూల వాక్యము రోమా 8. ఆత్మ "పైకి లాగే లాగుడును" గూర్చి మనం ముందుగానే చర్చించు కున్నాం (2 వచనం చూడు); మన శరీర పునరుత్థానంలో ఆత్మ యొక్క పాత్ర (11 వచనం); ఆత్మచేత శరీర కార్యములను చంపివేసే వాస్తవం (13 వచనం) కూడా చర్చించాం. రాబోయే పాఠాల్లో ఆత్మచేత నడిపింపబడడాన్ని గూర్చి (14 వచనం), ఆత్మ మన ఆత్మతోకూడ సాక్ష్యమివ్వడం (16 వచనం), ఆత్మ మన బలహీనతలను చూచి సహాయం చేయడం (వచనం 26) మనం నేర్చుకుంటాం. ఆత్మ ఈ కార్యాలను ఎలా చేస్తాడనే విషయంలో వివాదముంది – మరియు, మరోసారి, "ఎలా" అనే విషయాన్ని వివరించడానికి పౌలు ఏ విధమైన ప్రయత్నమూ చేయలేదు. ఆత్మ ఏమి చేస్తాడో అతడు కేవలం చెప్పాడు, విశ్వాసంవలన దాన్ని అంగీకరించుమని అడిగినట్టున్నాడు.

పరిశుద్ధాత్మ మనకు సహాయం చేయు విధానం, తాను ప్రేరేపించిన వాక్యము ద్వారా అనే ఒక మార్గాన్ని ఎల్లరు అంగీకరిస్తారు. ఎఫెసీయులకు 6:17లో వాక్యము "వాక్య ఖడ్గము" అని పిలువబడింది. ఆత్మ పరిచర్య అనే ఈ విషయాన్ని మనం తక్కువ చేయ సాహసింపకూడదు. వాక్యము మనయందు విశ్వాసము పుట్టిస్తుంది (రోమా 10:17), మనలను శుద్ధీకరించును (యోహాను 15:3; అపొస్తలుల కార్యములు 15:9 చూడు), మనలను పరిశుద్ధపరచును (యోహాను 17:17, 19), మనయందు పనిచేయును (1 థెస్సలొనీకయులకు 2:13), మరియు మనలను రక్షించును (యాకోబు 1:21; 1 పేతురు 1:22, 23 చూడు). మన జీవితాల్లో "**ఆత్మ** ఫలములు ఫలించునట్టు" పౌలు సవాలు చేయుచున్నాడు (గలతీయులకు 5:22, 23) – అయితే విత్తనం లేకుండ ఫలం ఉండదు, మరియు, "విత్తనము దేవుని వాక్యమే" (లూకా 8:11).

ఆత్మయొక్క పరిచర్యను కొందరు వాక్యమునకే పరిమితి చేస్తారు. అలాటి హద్దు అమితమైనది. పరిశుద్ధాత్మ అను వరము క్రైస్తవ యుగానికి ప్రత్యేకమైనదని – క్రైస్తవేతరులు కలిగియుండనిదని ముందుగా మనం గుర్తించాలి. ఏదియెలాగున్నా, పాత నిబంధనలో ఉన్నవారు దేవుని వాక్యాన్ని ప్రవక్తల ద్వారా పొందారు. ఇప్పుడైతే క్రైస్తవేతరులు సహితం వాక్యపు ప్రతిని కలిగియుండే అవకాశముంది. మనం దేవుని ఆత్మను గూర్చి మాట్లాడుతున్నామని మనకు మనమే గుర్తు చేసికొనడం మనకు సహాయపడవచ్చు. దేవుడు తన వాక్యమును మనకు అనుగ్రహించి అటు తరువాత ఆయన మనలను విడిచిపెట్టాడా? ఆయన తన ప్రజల జీవితాల్లో పనిచేయుటయందు కొనసాగించాడా? ప్రార్థనలో ఉద్దేశమును శక్తియు లేవా (యాకోబు 5:16)?

దేవుడు మన జీవితాల్లో దైవ కృతమైన విధంగా పనిచేస్తాడని రోమా 8:28 ప్రకటిస్తుంది.[8] దైవత్వంలోని ఒక వ్యక్తి జరిగించిన దానితో మిగిలినవారు ఏకీభవిస్తారన్న విషయం గుర్తుతెచ్చుకో. క్రైస్తవ జీవితంలో ఆత్మయొక్క పని అనేది రోమా 8:28 యొక్క సందర్భమైయుంది (26, 27 వచనాలు చూడు). గనుక మన

జీవితాల్లో ఆత్మ దైవకృతంగా పని చేస్తాడని, "సమస్తము మేలుకలుగుటకు సమకూర్చి జరిగిస్తాడని" తీర్మానిస్తాం.

అంతరంగమందు నివసించే సామర్థ్యంలో పరిశుద్ధాత్మ మరి యింకేదైనా చేస్తాడా? తరువాత రోమా పత్రికలో మనం ఈ దీవెనను పొందుతాం: "కాగా మీరు పరిశుద్ధాత్మ శక్తి పొంది, విస్తారముగా నిరీక్షణ గలవారగుటకు నిరీక్షణ కర్తయగు దేవుడు విశ్వాసము ద్వారా సమస్తానందంలోను సమాధానముతోను మిమ్మును నింపునుగాక" (15:13; నొక్కి చెప్పింది నాది). తరువాత, నేను ఎఫెసీయులకొరకు పౌలు చేసే ప్రార్థనను కోట్ చేశాను: "మీరు అంతరంగ పురుషునియందు శక్తికలిగి ఆయన **ఆత్మ**వలన బలపరచబడునట్లుగాను, క్రీస్తు మీ హృదయములలో విశ్వాసముద్వారా నివసించునట్లుగాను తన మహిమైశ్వర్యముచొప్పున మీకు దయచేయవలెననియు ..." (ఎఫెసీయులకు 3:16; నొక్కి చెప్పింది నాది). ఈ ప్రార్థన వెంట ఒకే దీవెన ఉంది: "మనలో కార్యసాధకమైన తన శక్తి చొప్పున మనము అడుగువాటన్నిటికంటెను, ఊహించువాటన్నిటికంటెను అత్యధికముగా చేయ శక్తిగల దేవునికి, క్రీస్తుయేసు మూలముగా సంఘములో తరతరములు సదాకాలము మహిమ కలుగునుగాక, ఆమేన్" (ఎఫెసీయులకు 3:20, 21). మరోసారి పౌలు వాస్తవాలను చెప్పి, "ఎలాగో" వివరించడానికి ఏ విధమైన ప్రయాసను కనుపరచ లేదు.

## దేవుని ముందు ఏర్పాటును సద్వినియోగం చేసికొనుట

మనకు సంపూర్ణంగా అర్థమైనా కాకపోయినా, క్రైస్తవులకు దేవుడు పరిశుద్ధాత్మ ద్వారా అద్భుతమైన మూలాధారాలను లభ్యమయ్యేలా చేశాడని, క్రొత్త నిబంధన బోధిస్తుంది. విషాదకరంగా, మూలాధారాలు లభ్యమైనంత మాత్రాన అవి ఉపయోగింపబడతాయని అర్థం కాదు. సముద్రంలో పడిపోయిన ఒక మనుష్యుని గూర్చి నేను చదివాను. అతని యొద్దకు జీవపుతాడు విసిరివేయబడింది – దాన్ని పట్టుకోడానికి అతడు నిరాకరించాడు – గనుక అతడు మునిగిపోయాడు. లోను కట్టలేక తన యింటిని కోల్పోయిన మరొకని గూర్చి కూడా చదివాను. మిగిలిన తన దినాలన్నిటను వీధులపై తిరుగులాడుతూ యిల్లులేనివాడుగా ఉండిపోయాడు. అతని మరణానంతరం, తన బ్యాంకు ఖాతాలో లక్ష డాలర్లు ఉన్నట్టు కనుగొనబడింది. తనకు కావలసిన మూలాధారాలున్నాయి – కాని ఏదో ఒక కారణాన్ని బట్టి వాటిని వాడుకోకుండ ఉండడానికి నిర్ణయించుకున్నాడు. క్రైస్తవ జీవితాన్ని జీవించడానికి అవసరమైన మూలాధారాలను దేవుడు ప్రసాదించాడు. కాని వాటిని సద్వినియోగం చేసికొనడం మనకే విడిచిపెట్టబడింది.

దేవుని ఏర్పాటును మనం ఎలా సద్వినియోగం చేసికొంటాం? ఆత్మ మనకు సహాయం చేసే ప్రత్యేకమైన మార్గాలను మనం పఠించుతుండగ వచ్చే పాఠాలలో దాన్ని చర్చించు కుంటూ పోదాం (రోమా 8:14, 16, 26), అయితే కొద్ది మాటలు యిక్కడ అవసరమౌతాయి. మనం బాప్తిస్మం పొందినప్పుడు, పరిశుద్ధాత్మ తన నివాసాన్ని

మనలో ఏర్పరచుకొంటాడు (మనలో ఉంటాడు) (అపొస్తలుల కార్యములు 2:38; రోమా 8:11 చూడు). **ఆత్మను** ఆహ్వానింపబడిన అతిథిగా చేస్తామో లేక అవసరంలేని సందర్శకునిగా భావిస్తామో మనలో ప్రతి ఒక్కరు తీర్మానించుకోవాలి.

1 థెస్సలొనీకయులకు 5:19లో పౌలు యిలా వ్రాశాడు, "**ఆత్మ**ను ఆర్పకుడి."[9] ఆర్పడానికి మంటపై నీళ్లు జల్లిన పోలిక అది. ఆ అలంకారము మొదటి శతాబ్దంలోని జనులకు బహు శక్తివంతంగా పలుకుతుంది. నిప్పు చలి కాచుకొనడానికి, వంట చేసికొనడానికి అవసరమైయుంది. వెలుగునివ్వడానికి అది ఒక్కటే మూలమైయుండేది. అగ్ని ఆర్పివేయబడితే, వారు చలితోను, ఆకలితోను, చీకటితోను ఉండిపోయేవారు. **ఆత్మ**ను "ఆర్పడానికి" అనేక మార్గాలున్నాయి, విదితమైన కొన్నింటిని ప్రస్తావించుతాను:

- విషయ పరిజ్ఞానం లేకపోవుటద్వారా – అంటే, దేవుని వాక్యము తెలియక పోవడం ద్వారా మనం ఏమి చేయాలని పరిశుద్ధాత్మ కోరాడో దాన్ని ఎరిగే బాహ్యమైన ఒకే మార్గము ఆయన ప్రేరేపించిన గ్రంథాన్ని పఠించడం.
- అవిశ్వాసము ద్వారా. బైబిలు ఏమి చెప్పుతుందో కొందరికి తెలుసు, కాని అది నిజంగా పరిశుద్ధాత్మవలన ప్రేరేపింపబడిందని వారు ఒప్పింపబడలేదు.
- అలక్ష్యం ద్వారా. కొందరికి బైబిలు ఉపదేశమేమో తెలుసు, కాని వాక్యపు నీతి విధులను అనుసరించే అభిలాష వారికుండదు.
- అవిధేయతద్వారా. వాక్యంలోని ఆత్మ యొక్క అదేశాలను కొందరు కొంచెం పాటు లేక ఏ శ్రద్ధనూ చూపరు, వారు తమ సొంత మార్గాలలో వెళ్ల పట్టుపడతారు. రోమా 8 భాషలో, వారు శరీరానుసారులుగా మాత్రమేగాని ఆత్మానుసారులుగా జీవించడంలేదు.

ఆత్మను మనం "ఆర్పడం" మాత్రమే కాదు, మనమాయనను "దుఃఖపరచనూ వచ్చు," "దేవుని పరిశుద్ధాత్మను దుఃఖపరచకుడి; విమోచన దినమువరకు ఆయనయందు మీరు ముద్రింపబడియున్నారు" అని పౌలు ఎఫెసీయులకు తెలిపాడు (ఎఫెసీయులకు 4:30). నీవు ప్రేమించిన ఎవరి చేతనైనా దుఃఖపరచబడ్డావా? నీవు సహాయపడగోరిన ఒకడు నీ సహాయాన్ని, ఆలోచనను నిరాకరించి నిన్ను దుఃఖపరచాడా? దేవుని పిల్లలు వాక్యాన్ని అలక్ష్యం చేసి ఆయన సహాయాన్ని నిరాకరించినప్పుడు, పరిశుద్ధాత్మ ఎలా ఫీలౌతూ ఉంటాడో నీవు కొంతమట్టుకు అర్థం చేసికోవచ్చు. దేవుని **ఆత్మ**ను మనం ఎన్ని విధాలుగా దుఃఖపరచామో తీర్పు దినాన మనం తెలిసికొని ఆశ్చర్యపడతామని పేరుగాంచిన పూర్వకాలపు సువార్తికుడు ఒకసారి అన్నాడు.

**ఆత్మ**ను ఆర్పడం, దుఃఖపరచడంతో పాటు, మనమాయనను "అవమానించగలం." "బుద్ధిపూర్వకముగా పాపం చేస్తుండేవారు" (10:26) "కృపకు మూలమగు ఆత్మను తిరస్కరించిన వాడౌతాడని" (29 వచనం) హెబ్రీ పత్రిక లేఖకుడన్నాడు. నేను

తిరస్కరింపబడడం నాకు యిష్టముండదు, మరి నీకో? తిరస్కరింపబడడం [అవమానపరచ బడడం] ఆత్మకు కూడా యిష్టముండదు. ఏదియెలాగున్నా, ఎలా జీవించాలని దేవుడు కోరాడో దానికి విరోధంగా జీవించడంలో నిలకడగా ఉన్నప్పుడు, సరిగ్గా మనం అదే చేస్తాం.

వాస్తవాలవైపు మళ్లుదాం: ఆహ్వానింపబడిన అతిథిగా **ఆత్మ**ను గౌరవించి ఆయనచే మనం ఎలా సహాయం పొందగలం? ఎఫెసీయులకు 5:18లో పౌలు యిలా చెప్పాడు, "మరియు మద్యముతో మత్తులైయుండకుడి, దానిలో దుర్వ్యాపారము కలదు; అయితే **ఆత్మ** పూర్ణులైయుండుడి." ఈ వచనములో పలు తారతమ్యాలు గోచరిస్తాయి. సారాయితో నింపబడడానికి బదులుగా, మనం దేవుని ఆత్మచేత నింపబడాలి. సారాయి [మద్యము] మనలను వశపరచుకునేలా ఎడమియ్యక, మనం **ఆత్మ**యొక్క వశంలో నిలిచియుండాలి. మద్యము [సారాయి] మీద ఆధారపడకుండ దేవుని ఆత్మమీద ఆనుకొనియుండాలి, "**ఆత్మ** పూర్ణులైయుండుడి" అనే మాటలను నేను ఆలోచిస్తుండగా, పౌలు మాటలమీద ఆట ఆడుతున్నాడా అని నేను ఆశ్చర్యపోతాను.

ఆత్మ అనే దానికి ఏ పదమో (*pneuma*) "గాలి" అనే దానికి కూడ అదే పదం, గాలిమీద ఆధారపడే తెరచాప పడవలు పౌలు పాఠకులకు బాగుగా ఎరుకే. గాలిచేత ఓడ నడిపింపబడడానికి దాని తెరచాపలు సరియైన స్థితిలో అమర్చబడాలి. అవి చక్కగా అమర్చబడినప్పుడు, అవి గాలిచేత నింపబడినవై ఓడ ముందుకు వెళ్లేలా చేస్తాయి. రోమా 8లో, **ఆత్మ** విషయముల మీద మనస్సు ఉంచే అవసరతను పౌలు నొక్కి చెప్పాడు (5, 6 వచనాలు). మన మనస్సులు అలా ఉంచబడినప్పుడు, సరిగా అమర్చబడిన తెరచాపలను గాలి ఎలా నింపుతుందో అలాగే పరిశుద్ధాత్మ మన జీవితాలను నింపుతాడు. దీన్ని నాకు తెలిసినంత సరళంగా ఉంచుతాను: ఆత్మ నా జీవితాన్ని నింపి ఒక క్రైస్తవుడుగా నేనెలా ఉండాలో అలా ఉండ నాకు సహాయపడాలి అని కోరుకుంటే, అన్నిటికంటె పైన, దేవుని చిత్తం చేయాలనే వాంఛగల మానసిక స్థితి నాకు అవసరమైయుంటుంది.

ఆయన నీ జీవితాన్ని దీవించక ముందు, **ఆత్మ** అంతరంగమందు నివసించడాన్ని గూర్చియు, ఆయన పనిని గూర్చియు ప్రతిదీ నీవు గ్రహించవలసియుందా? ఈ ప్రశ్నకు లేదు అనే జవాబునుబట్టి మనం కృతజ్ఞత కలిగియుండాలి ఎందుకంటె ఎవడును ఆత్మను సంపూర్ణంగా గ్రహించలేడు. ఏది ప్రాముఖ్యమైనదంటె, ఆయన సహాయాన్ని మనం ఎలా సద్వినియోగం చేసికోవాలో గ్రహించడం. నేను కుర్ర వయస్సులో ఉన్నప్పుడు, తోటను చేశాను. విత్తనాలు ఎలా మొలకెత్తి ఎదుగుతాయో నాకు తెలియదు; కాని వాటిని భూమిలో ఎలా పెట్టాలో, నీళ్లు పోసి ఎరువువేసి, తోటలోనుండి కలుపు ఎలా తీసివేయాలో నాకు తెలుసు. మిగిలింది నేను దేవునికి అప్పగించాను – ఆయన నాకు పంటనిచ్చాడు. ఆలాగుననే, ఆత్మ నాలో ఎలా నివసిస్తాడో, ఆయన నన్ను ఎలా ఆశీర్వదిస్తాడో నాకు తెలియదు. నాకు తెలిసిందంతా ఏమంటే – ఎలా జీవించమని దేవుడు కోరాడో అదే. నేను దాన్ని చేయ ప్రయత్నించి, మిగిలింది నేను దేవుని చేతికి అప్పగిస్తా. దాదాపు 60 సంవత్సరాలు క్రైస్తవ జీవితంలో జీవించిన మీదట, దేవుడు

నన్ను ఎన్నడూ విడువలేదని నేను సాక్ష్యమియ్యగలను. నా జీవితాన్ని పేర్కొనడానికి అలవికాని దీవెనలతో తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ అనేవారు నింపారు.

## ముగింపు

ఆత్మ మనయందు నివసిస్తున్నట్టు మనం ఎలా తెలిసికొనగలము అని ముందుగా నేను అడిగి, అలా బైబిలు బోధిస్తుందని దాన్ని మనం విశ్వాసంతో అంగీకరిస్తున్నామని నేను జవాబు చెప్పాను. J. W. McGarvey ఈ ప్రశ్నలను గూర్చి యింకను అధికమైన కామెంట్ చేశాడు:

> ... పరిశుద్ధాత్మ సహాయం నిజమైనదియు గుణకారియైనదియునైయున్నా, [తన జ్ఞానేంద్రియముల ద్వారా] గుర్తించబడడానికి సహాయం పొందేవానికి సామర్థ్యం పిలువబడకయే ప్రవేశింపదు. కన్పించడానికి (భౌతిక) ఇంద్రియ జ్ఞానమునకును శరీరపు విజయం సంపూర్ణంగా క్రైస్తవుని సొంతమే, అతడు **ఆత్మ**యొక్క సహాయాన్ని గుర్తిస్తాడు, తన భారాలు తేలికగా చేయబడినందుకు కాదు ... కాని సరియైనది చేయాలనే తన ప్రయాసలో (గతంలో) అతడు తప్పిపోయిన చోటనే అతడు జయిస్తాడనే వాస్తవాన్ని బట్టి (అతడు గ్రహించుకొనగలడు).[10]

తన జీవితాన్ని నింపడానికి ఆత్మకు సమ్మతించాడా లేక అతడు ఆత్మను ఆర్పాడా అని చూడడానికి దేవుని బిడ్డ[11] తనకుతానే పరీక్ష పెట్టుకోగలడు. ఆ పరీక్ష ఏమంటే, తన జీవితంలో "**ఆత్మ** ఫలము" వృద్ధిపొందుతుందేమో చూచుకొనడం: "అయితే **ఆత్మ** ఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము" (గలతీయులకు 5:22, 23). ఈ లక్షణములన్నింటిని మన ప్రభువు కలిగియున్నందున, ఈ ఆలోచనను George Bailey యిలా వ్యక్తపరచాడు: "ప్రియులారా, లోపల ఆత్మ నివసించడంలోని తుదకైన ఉద్దేశం క్రీస్తువారి వ్యక్తిత్వముయొక్క సౌందర్యాన్ని మహిమను మనుష్యులలో ఉత్పత్తి చేయడమే. పరలోక సంబంధమైన పుష్పాలు భూమిమీద నీవు కావాలనుకొంటే, ఆ దుంపలను పరలోకంనుండి దిగుమతి చేసికోవాలి."[12] "**ఆత్మ** ఫలము" మన జీవితాలలో కనబడునట్లు, ఆత్మ నియమములో సాగిపోవునట్లు దేవుడు మనకు సహాయము చేయును గాక!

ముగిస్తుండగా, ఒక హెచ్చరిక యివ్వవలసియుంది. పరిశుద్ధాత్మ, ఆయన పనితో కొందరు ఎంతగా [ముందు ఆక్రమించబడియుంటారంటె] కుమారునికంటెను వారు ఆత్మకు ఎక్కువ శ్రద్ధను చూపుతారు. ఇది తప్పక ఆత్మను దుఃఖపరచునదైయుంటుంది, ఆత్మ బైబిలును ప్రేరేపించినప్పుడు, ఆయన ఉద్దేశం తన్ను బయలుపరచుకొనడమో లేక తన్నుతాను హెచ్చించుకొనడమో కాదు. "ఆదరణకర్త, అనగా సత్యస్వరూపియైన **ఆత్మ** వచ్చినప్పుడు, ఆయన నన్ను గూర్చి సాక్ష్యమిచ్చును" అని ప్రభువు చెప్పారు (యోహాను 15:26; నొక్కి చెప్పింది నాది). "పరిశుద్ధాత్మను ఆయన పనిని తప్ప మరేదియు మీ మధ్య నెరుగకుందునని నిశ్చయించుకొంటిని" అని పౌలు అనలేదు.

గాని, "యేసు క్రీస్తును అనగా సిలువవేయబడిన యేసు క్రిస్తును తప్ప, మరి దేనిని మీ మధ్య నెరుగకుందునని నిశ్చయించుకొంటిని" అని అన్నాడు (1 కొరింథీయులకు 2:2). "పరిశుద్ధాత్మ పనియందు తప్ప మరి దేనియందున అతిశయించుట నాకు దూరమవును గాక" అని అపొస్తలుడు అనలేదు. కాని "మన ప్రభువైన యేసుక్రీస్తు సిలువయందు తప్ప మరిదేనియందును అతిశయించుట నాకు దూరమవును గాక" అని అతడన్నాడు (గలతీయులకు 6:14ఎ). ఆత్మను గూర్చియు, ఆయన పనినిగూర్చియు మనకు సాధ్యమైన దాన్ని నేర్చుకుందాం. అయితే, యేసును వెంబడించడానికి మనలను దేవునికి దగ్గరగా తోడుకొనిరావడానికి ఆత్మ మనకు అనుగ్రహింపబడిన వాస్తవాన్ని వీక్షించుటలో తప్పిపోకుందుముగాక.

## సువార్తికులకు, ఉపదేశకులకు నోట్సు

నీవు ఈ ప్రసంగాన్ని ఉపయోగించినప్పుడు, "యేసును వెంబడించడాన్ని" గూర్చి పరిశుద్ధాత్మ ఏమి బయలుపరచాడో నీ శ్రోతలకు చెప్పు (మత్తయ 16:24; యోహాను 14:15; మార్కు 16:16; మత్తయి 24:13).

---

సూచనలు

[1]ఆయన భూమిమీద ఉన్న దినాల్లో ప్రభువు అపొస్తలులకు సహాయకులైయున్నందున పరిశుద్ధాత్మను "వేరొక ఆదరణకర్త" అని అన్నారు. [2]"శరీరమునకు విరోధముగా ఆత్మ (8:5–13)" అనే పాఠంలో అపొస్తలుల కార్యములు 2:38 మీద ఉన్న కామెంట్లను రివ్యూ చేయి. [3]"శరీరమునకు విరోధముగా ఆత్మ (8:5–13)" అనే పాఠంలో రోమా 8:9 మీద కామెంట్లు చూడు. [4]W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 190. [5]J. Behm, "*arrabon*," in Geoffrey W. Bromiley, *Thelogical Dictionary of the New Testament*, ed., Gerhard Kittel and Gerhard Friedrich, trans. Geoffrey W. Bromiley, abr. (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1985), 80. [6]This view was held Raymond Kelcy, head of the Bible Department at Oklahoma Christian College (now Oklahoma Christian University). It is discussed in J. W. McGarvey and Philip Y. Pendleton, *Thessalonians, Corinthians, Galatians and Romans* (Cincinnati: Standard Publishing, n.d.), 359. [7]H. Leo Boles, *The Holy Spirit: His Personality, Nature, Works* (Nashville: Gospel Advocate Co., 1942), 51-53. [8]రోమా 8:28 తరువాత పాఠాల్లో చర్చింపబడుతుంది. [9]అద్భుతమైన, అద్భుతముకాని సందర్భాన్ని 1 థెస్సలొనీకయులకు 5:19 సూచిస్తుంది. మొదటి శతాబ్దంలో, ఆత్మను ఆర్ప వద్దనే హెచ్చరిక ఒకడు "అసాధారణమైన ఆత్మ వరము" పొందినా లేక "సాధారణమైన వరమైనా" వర్తింప చేయబడింది. [10]McGarvey and Pendleton, 360.

[11]"దేవుని బిడ్డ" అనేది యిక్కడ ప్రత్యేకమయ్యింది. ఎందుకంటె అవిశ్వాసులు సహితం గలతీయులకు 5:22, 23లో ప్రస్తావించబడిన ఈ లక్షణాల్లో కొన్నింటిని కలిగియుండవచ్చు. అయినా; ఈ లక్షణాలను పెంపొందించుకొనే విధానంలో కనీసం ఉండకుండ దేవుని బిడ్డ "ఆత్మ పూర్ణుడైయుండుట" సాధ్యం కాదు. [12]George Bailey, lecture presented to Central Christian College, Bartlesville, Oklahoma (now Oklahoma Christian University, located in Oklahoma City).